## 77 వ గణతంత్ర వేడుకలో భాగంగా

నెల్లూరు పెన్ పవర్ జనవరి 27.
నెల్లూరు పెరేడ్ గ్రౌండ్ నందు మన సంఘం తరపున కోఆపరేటివ్ స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగినది. సహకార శాఖ అధికారులు అందరూ పాల్గొని దానిని విజయవంతం చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మన సంఘ చైర్మన్ యేటూరి శివరామ కృష్ణా రెడ్డి స్మారక చిహ్నం అందచేసినారు. ఈ కార్యక్రమం లో సంస్థ త్రిసభ్య కమిటీ సభ్యులు మాచవరం శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు




# పెన్ పవర్
## రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।


# ఉత్తమ ఎంపీడీవోగా సురేంద్రనాథ్‌కు అవార్డు గాలి మురళి నాయుడు ఘన సన్మానం

తొట్టంబేడు , పెన్ పవర్, జనవరి ,27 :
తొట్టంబేడు మండల ఎంపీడీవో పి. సురేంద్రనాథ్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు మంగళవారం ఎంపీడీవోను దుశ్శాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ, ఎంపీడీవో సురేంద్రనాథ్‌కు ఈ అవార్డు రెండోసారి దక్కడం ఎంతో ఆనందకరమని తెలిపారు. మండల ప్రజలకు ఏ సమస్య వచ్చినా చరవాణి ద్వారా వెంటనే స్పందించి పరిష్కారం చూపించే అధికారి కావడంతోనే ఇలాంటి గుర్తింపు లభించిందన్నారు. సేవాభావంతో పనిచేసే అధికారులకు ఇలాంటి పురస్కారాలు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సురేంద్రనాథ్ మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని, శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు





# విద్య హక్కు చట్టంపై అవగాహన:

## - అంజిమేడులో న్యాయ కళాశాల ర్యాలీ




శ్రీకాళహస్తి ,పెన్ పవర్, జనవరి, 27 :
శ్రీ ఈశ్వర్ రెడ్డి న్యాయ కళాశాల, అంజిమేడు ఆధ్వర్యంలో చైల్డ్ లేబర్ నిర్మూలన మరియు విద్య హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని "పిల్లలు బడికి పెద్దలు పనికి", "బాలకార్మికులు వద్దు చదువే ముద్దు" అనే నినాదాలతో ప్రజలను చైతన్యవంతులను చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలల భవిష్యత్తు చదువుతోనే సురక్షితమని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో వైస్ ప్రిన్సిపల్ నిత్యాదేవి, ప్రొఫెసర్ సులోచనతో పాటు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఆర్టీసీ డిపోపై మంత్రి దృష్టికి తీసుకెళ్లిన నాయకుడు







శ్రీకాళహస్తి ,పెన్ పవర్, జనవరి, 27 :
నేడు శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ప్రయాణికులు, సిబ్బంది సౌకర్యార్థం నూతన ఆర్.ఓ (ఆర్ ఓ) వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దశాబ్దాల కాలంగా ఉపయోగంలో ఉన్న ఆర్టీసీ డిపో భవనం శిథిలావస్థకు చేరిన విషయాన్ని గమనించి, అక్కడ ఉన్న మౌలిక సదుపాయాల లోపాలను స్వయంగా ఫోటోలు తీసి మంత్రి కి వీడియో కాల్ ద్వారా వివరించారు. రాబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షలాది భక్తులు శ్రీకాళహస్తికి తరలివచ్చే నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక నిధులు మంజూరు చేసి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని మంత్రి ని కోరినట్లు తెలిపారు.

# షట్టర్ బద్దలు కొట్టి నగదు చోరీ.

## - లక్ష పైగా నగదు అపహరణ.



తిరుపతి, పెన్ పవర్,జనవరి 27.
ముసుగేసుకున్న ముసుగు దొంగలు షట్టర్ బద్దలు కొట్టి లక్షకు పైగా నగదు దోచుకెళ్ళారు. తిరుపతి నగరంలోని ఐ ఎస్ మహల్ జంక్షన్ సమీపంలోని ఎస్ మార్ట్ సూపర్ మార్కెట్ లో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వెస్ట్ ఎస్ఐ అనిల్ కుమార్ వివరాలు మేరకు..... చోరీ జరిగిందన్న విషయం తెలుసుకున్న మేము సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించాం. ముగ్గురు ముసుగు ధరించిన దొంగలు తెల్లవారి జామున 3:52 నుండి 4:05 గంటల ప్రాంతంలో షట్టర్ ను ఇనుప రాడుతో పైకెత్తి ఓ వ్యక్తి లోపలికి వెళ్లి నగదు పెట్టెలో నగదు తీసుకున్నట్లు సీసీ కెమెరా లో రికార్డయింది. వేలిముద్ర నిపుల తో ఆధారాలు సేకరించాం. నిందితులను పట్టుకునేందుకు విచారణ కొనసాగుతుందన్నారు. కాగా బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# బెల్టు షాపులకు మద్యం తరలిస్తున్న ఆటో బోల్తా!

పలమనేరు,పెన్ పవర్,జనవరి 27,
బెల్టుషాపులకు మద్యం తరలిస్తున్న ఆటో గంగవరం మండల కేంద్రంలోని సాయిగార్డెన్ సిటీ ముందు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. మద్యం బాటిళ్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. అందుకు సంబంధించిన వివరాలిలా ..గంగవరం మండల కేంద్రంలోని ఓ మద్యం దుకాణం నుండీ నిత్యం పలు బెల్టుషాపులకు సరఫరా చేస్తుంటారు. ఇందులో భాగంగా సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని మద్యం దుకాణాలలో సరుకు ఖాళీ కావడంతో,మంగళవారం ఒక్కసారిగా భారీగా మద్యాన్ని బెల్టుషాపులకు తరలించే క్రమంలో ఇక్కడ గంగవరం నుండీ కొత్తపల్లి పంచాయతీ బెల్టుషాపుకు సంబంధిత వ్యక్తి ఆటోలో మద్యం బాక్సులను వేసుకొని వస్తుండగా పోలీసు స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారిపై ఈ ఆటోకు కుక్కల గుంపు అడ్డుపడడంతో,వాటిని తప్పించబోయి,అదుపుతప్పి బోల్తాపడింది. ఈప్రమాదంలో ఆటో డ్రైవర్ తో బాటు మద్యం బాటిళ్లు పూర్తిగా రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఇందులో డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డాడు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత అధికారులు ఇంతవరకూ వెల్లడించలేదు.



# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా వనం ప్రసాద్ నియామకం



గూడూరు, పెన్ పవర్, జనవరి, 27:
గూడూరు సీనియర్, జూనియర్ సివిల్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా వనం ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గూడూరు మండలం పాలిచెర్ల గ్రామానికి చెందిన వనం ప్రసాద్‌ను గూడూరు బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన వనం ప్రసాద్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు బార్ అసోసియేషన్‌కు చెందిన పలువురు న్యాయవాదులు పాల్గొని వనం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త చట్టం రాష్ట్రానికి భారం, కార్పొరేట్లకు వరం : గంధం మణి

శ్రీకాళహస్తి, పెన్ పవర్, జనవరి , 27 :
ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ రామ్ జీ (+=వీ+) కొత్త చట్టం రాష్ట్రానికి తీవ్రమైన ఆర్థిక భారం మోపుతుందని, అదే సమయంలో కార్పొరేట్ శక్తులకు వరంగా మారుతుందని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి తీవ్రంగా విమర్శించారు.
మంగళవారం శ్రీకాళహస్తిలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో 'పని హక్కును కాపాడుకుందాం' అనే నినాదంతో గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త చట్టం వల్ల ఉపాధి కూలీల హక్కులు కాలరాయబడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ చట్టం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలపై ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తూ,
ఫిబ్రవరి 1న ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ,
2న గ్రామ సచివాలయాల వద్ద వినతుల సమర్పణ,
3, 4 తేదీల్లో ప్రచార జాత,
5న మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రాపూరు సుబ్రమణ్యం, అలాగే కుమార్, గురునాధం, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు



# 33/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభోత్సవం







బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 27.
కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం మండలం పంచేడు పంచాయతీలో 33/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.
ఈ సందర్భంగా
మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ
ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చుమని తెలిపారు.
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వచ్చి తమ ప్రాంతంలో రెండు సబ్ స్టేషన్లు కావాలి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తీసుకువచ్చింది అన్నారు. ఆమె పట్టు పట్టి నేడు నియోజకవర్గంలో ఒకటి పంచెడు, మరొకటి ఇందుకూరుపేటలో ప్రారంభించబోతున్నామని చెప్పారు. వీటితో పాటు డిఈ ఆఫీస్ కూడా కట్టి ప్రారంభిస్తామని చెప్పారు. కిసాన్ సైజు వద్ద కూడా 33 కెవి కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఆ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో ఆక్వా కల్చర్ కూడా ప్రత్యేక సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మార్చి ఏప్రిల్ కల్లా గ్రామాలలో విద్యుత్ శాఖకు సంబంధించి అన్ని పనులు పూర్తిచేసి అంతరాయం లేకుండా కరెంటు అందిస్తామని చెప్పారు. కొన్ని పత్రికలు విద్యుత్ శాఖ పై తప్పుడు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం విద్యుత్తు వ్యవస్థను దుర్వినియోగం చేసిందన్నారు. అయితే కూటమి అధికారం వచ్చిన వెంటనే ప్రజలపై భారం లేకుండా ఉండేందుకు ఎలక్ట్రిక్ బిల్లులను కూడా తగ్గించామని చెప్పారు. పదివేల రెండు వేల కోట్ల రూపాయలతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిలబెట్టేందుకు కృషి చేశారన్నారు. దానికి సంబంధించిన కరెంటు కూడా రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. మొట్టమొదటిసారి దేశంలోనే ప్రూఫ్ చార్జెస్ రద్దు చేస్తున్న రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రమని కొనియాడారు కోటి రూపాయలు ఎక్కడ లేని పెన్షన్లను రాష్ట్రంలో అందిస్తున్నామని చెప్పారు ఇచ్చిన పార్టీ హామీని నెరవేస్తుండగా అడుగులు వేస్తున్నామని చెప్పారు డిఎస్సి ద్వారా ప్రభుత్వం ఉద్యోగాలు కూడా ఇచ్చామని పోలీస్ శాఖలోనూ విద్యార్థి శాఖలో కూడా ఉద్యోగాలు అందించే దిశగా ఖుషి చేయబోతున్నామని అన్నారు కోవూరు నియోజవర్గం ప్రతి సమస్యపై ఆమె అసెంబ్లీలో చర్చించి మంత్రుల దగ్గర చర్చించి వాటిని సాంక్షన్ చేయించుకునే విధంగా ఆమె కృషి చేస్తున్నారని అన్నారు ప్రజలకు ఎంతో సేవ చేస్తూ అటువంటి వ్యక్తి ఎంపీగా ఉండటం అదృష్టమని చెప్పారు తొందరలోనే 10 నుండి 12 సబ్ స్టేషన్ లకు టెండర్లు పిలిపి పిలిపిస్తామని చెప్పారు లో వోల్టేజ్ లేకుండా నిరంతరం కరెంటు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అమ్మ చెరువు
# ప్రభుత్వ భూముల కబ్జా
### -రెవెన్యూ కనికరంపై సీపీఎం తీవ్ర ఆరోపణలు



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,జనవరి, 27 :
అమ్మ చెరువు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వ్యక్తుల పట్ల రెవెన్యూ అధికారులకు ఎందుకు కనికరం చూపుతున్నారో చెప్పాలని తిరుపతి జిల్లా సీపీఎం కార్యదర్శి వందవాసి నాగరాజు ప్రశ్నించారు. మంగళవారం సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణితో కలిసి శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయం ఎదుట సీపీఎం నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అమ్మ చెరువు గ్రామ రెవెన్యూ లెక్కల ప్రకారం సర్వే నంబర్లు 9, 10, 11లో ఉన్న సుమారు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని వెంకటగిరికి చెందిన బలసా రమేష్ అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి, దర్జాగా పంటలు సాగు చేస్తున్నాడని ఆరోపించారు. అంతేకాకుండా చెరువు భూమిని సైతం ఆక్రమించుకున్నట్లు తెలిపారు.
ఈ అక్రమ కబ్జాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఐదు రోజుల క్రితం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. ఈ వ్యవహారంలో కబ్జాదారుడి నుంచి రెవెన్యూ అధికారులకు ముడుపులు అందుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సీపీఎం నేతలు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోకపోతే ప్రత్యక్ష భూ పోరాటానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.



# సేవలకు సత్కారం

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 27.
గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని విద్యాశాఖ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. సోమవారం నెల్లూరు పోలీస్ పరెడ్ గ్రౌండ్లో నెల్లూరు జిల్లా కలెక్టర్ మరియు మ్యాజిస్ట్రేట్ హిమాంష్ శుక్ల గారి చేతుల మీదుగా ఉత్తమ సేవలకు పురస్కారాలు అందుకున్న మండల విద్యాశాఖ అధికారి పి. వెంకటరత్నం, సిఆర్ఎంటి ఎస్. మల్లేశ్వర రెడ్డి, సహిత విద్య ఉపాధ్యాయురాలు సిహెచ్ శేషమ్మను, ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్ మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహిస్తే విజయాలు, పురస్కారాలు వాటంతటా అవే వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, వెంకటేశ్వరరావు, పోతులూరయ్య, ఉపాధ్యాయులు సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్, యూనియన్ నాయకులు శేషులు, శ్రావణ్ కుమార్ మల్లికార్జున,సురేంద్ర, సదాశివరావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## యువగళం పాదయాత్ర విజయోత్సవ ర్యాలీ



గూడూరు, పెన్ పవర్, జనవరి,27:
జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభమై మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గూడూరు నియోజకవర్గంలో ఘనంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, యువత ఆధ్వర్యంలో చిల్లకూరు హైవే జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నారా లోకేష్ కట్‌ఔట్‌కు డ్రోన్ సహాయంతో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి సాయిబాబా దేవాలయం వరకు విజయోత్సవ ర్యాలీగా సాగి, దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో నూతన చైతన్యం తీసుకువచ్చిందని, యువతలో మార్పు కోసం నారా లోకేష్ నాయకత్వం దిశానిర్దేశం చేస్తోందని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తుగ్గలి లోఆయుర్వేద ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్....

పత్తికొండ పెన్ పవర్, జనవరి,27:
తుగ్గలి:మండల కేంద్రమైన తుగ్గలి లో ఆయుర్వేద ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆయుర్వేద ఆస్పత్రి వైద్య అధికారి డాక్టర్ అమర్నాథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ రోజా రాణి, వైద్య సిబ్బంది ఎమ్మెల్యే కే శ్యామ్ కుమార్ కు స్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న ఆయుర్వేద వైద్య అధికారి డాక్టర్ అమర్నాథ్, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ రోజా రాణి, లు చక్కగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందివ్వడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఇక్కడ ప్రజలకు మరింత ఆయుర్వేద వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా రూ 20 లక్షలతో నూతన భవనాన్ని నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, సర్పంచ్ రవి, కాంట్రాక్టర్ కొత్తూరు శివరాముడు చౌదరి, ఎంపీడీవో విశ్వమ్మోహన్, ఈ ఓ ఆర్ డి పి. శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. చిరంజీవి లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. మనోహర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ గాయత్రి’లో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం

గూడూరు, పెన్ పవర్, జనవరి, 27:
గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ద్వితీయ వార్షిక క్రీడా దినోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మునిగిరీష్, ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ హాజరై క్రీడాజ్యోతి వెలిగించి క్రీడా దినోత్సవాన్ని అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా విద్యార్థుల శాసనబద్ధమైన పెరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ క్రీడా ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.
కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక వికాసం, శారీరక దృఢత్వం, ముఖ్యంగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ముఖ్య అతిథులు మునిగిరీష్ మరియు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, చదువుతో పాటు క్రీడల్లోనూ అద్భుతంగా రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. శ్రీ గాయత్రి స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో విజయవంతంగా ముందుకు సాగుతుందని, ఇటీవల రైఫిల్ షూటింగ్, హాకీ స్టేట్ మీట్‌లకు విద్యార్థులు ఎంపిక కావడం ఇందుకు నిదర్శనమని తెలిపారు.
ఈ సందర్భంగా పీడీ చైతన్యకుమార్ మాట్లాడుతూ క్రీడా దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు సుమారు 23 రకాల క్రీడా ఈవెంట్లు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

